## “ఆదాము నందు” దేవుని ఉగ్రతకు విరుద్ధముగా “క్రీస్తునందు” దేవుని నీతి

### The Wrath of God “in Adam” Versus the Righteousness of God “in Christ”

**పాఠ్యోద్దేశము:** ప్రజల జీవితములలో పాపము ఏలునప్పుడు దేవుని ఉగ్రత వారి మీద ఉంటుందని గ్రహించుటకు.

**లేఖనము :** రోమా 1:18-28.

**నిర్వచనములు:** W.E. Vine.

ఎ. రోమా 1:18; యోహాను 3:36. ఉగ్రత, గ్రీకు - ఓర్గే (orge). పగతీర్చుకొనుటకు కలిగియుండే దృష్టితో కూడిన కోపము అని దాని అర్థము.

బి. రోమా 1:24. వారి హృదయముల దురాశ.

1) దురాశ, గ్రీకు. ఎపితుమియా (epithumia). వాంఛ, అధిక వాంఛ.

2) హృదయము, గ్రీకు. కార్డియా (kardia). భౌతిక జీవితము యొక్క ముఖ్యమైన అవయవము. మానవుని యొక్క మానసిక మరియు నైతిక చర్యల కొరకు ఉపయోగపడునని అలంకా రముగా వాడబడినది; సహేతుకమైన మరియు ఉద్రేకమైన మూలకములు.

సి. రోమా 1:26. తుచ్ఛమైన అభిలాషలు.

1) తుచ్ఛమైన, గ్రీకు. అటిమియా (atimia). అధిక దుష్టత్వము, అగౌరవము.

2) అభిలాషలు, గ్రీకు. పాస్కో (pascho). శ్రమ పడుట. ఏవిధమైననూ ఒకే వ్యక్తి శ్రమ పడుట లేదా అనుభవించుట. అభిలాషతో కూడిన వాంఛ.

డి. రోమా 1:28. భ్రష్ట మనస్సు.

1) భ్రష్టత్వము, గ్రీకు. అడోకిమోస్ (adokimos). పంటకు పనికిరాని నేలవలె పరిశోధనను ఎదుర్కొనలేకపోవుట. శాపము (హెబ్రీ.6:8). కాబట్టి, ఇది దేవునికి అంగీకరించని మనస్సు.

2) మనస్సు, గ్రీకు. నావుస్ (nous). చిత్తము, గ్రహించు బుద్ధులను యిముడ్చుకొనియుండుట, గ్రహించుట మరియు తీర్పు తీర్చుట మరియు నిశ్చయించుకొనుట.

## పాఠము

దేవుని నీతి ఇప్పుడు క్రీస్తు యేసునందు బయలుపర్చబడియున్నది. మరియు విశ్వాసము చేత నడుచు వారికి దేవుని నీతి బహూకరించబడినది. క్రీస్తుకు వెలుపల ఏమి జరుగుచున్నది? దేవుని ఉగ్రత పరిపక్వత చెందిన ప్రజలందరి మీద ఉన్నది (రోమా 1:18). అయితే, “ఆదామునందు” ఉన్న పిల్లలు దీని నిమిత్తము మినహాయింప బడియున్నారు. వారి మనస్సులు, హృదయములు మరియు మనస్సాక్షి యొక్క పరిపక్వత ప్రక్రియకు ముందు పాపపు నేరారోపణ అనునది సమస్య కాదు. పిల్లలు విశ్వాసులైన క్రైస్తవులతో సహా దేవుని ఉగ్రత నుండి స్వేచ్ఛను కలిగియున్నారు.

దేవుని ఉగ్రత క్రింద జీవించుట అంటే అర్థమేమి? మనము ఈ ప్రశ్నకు సమాధానము నిచ్చుటకు ముందు లోకములో “ఆదాము నందు” ఉన్న మానవునిపై దేవుడు తన ఉగ్రతను ఎందుకు తెచ్చెనో మనము తెలుసుకోవలసి యున్నది. “ఆదాము నందు” ఉన్న పరిపక్వత కలిగిన ప్రజల మీద దేవుని ఉగ్రత ఉన్నది, ఎందుకంటే వారు మానవుని యొక్క జీవితమును గూర్చిన సత్యమును అడ్డగించిరి. మానవుడ్ని, ప్రపంచమును మరియు ఆకాశములను సృజించిన వానిని గూర్చిన సత్యమును వారు అడ్డగించిరి. అన్నిశక్తుల కంటే మించిన శక్తిని కలిగిన సర్వశక్తి మంతుడైన దేవుని గూర్చిన సత్యమును వారు అడ్డగించిరి. దేవుని యొక్క స్వభావమును గూర్చిన సత్యమును మరియు ఆయన సృజించిన మానవుని యొక్క స్వభావమును గూర్చిన సత్యమును వారు అడ్డగించిరి. ఇటువంటి సత్యమంతయు మానవాళి యొక్క దైనందిన జీవితములో, ఆధ్యాత్మికములో వారి యొక్క దుష్టత్వపు నిర్ణయాలు మరియు చర్యల చేత అడ్డగించబడినది. వారు సత్యమును అడ్డగించిన దానిని బట్టి ప్రజల అవగాహనలో సృష్టికి సంబంధించి గొప్ప శూన్యమును మనము చూడగలము.

“ఆదాము నందు” ఉన్న ప్రజలు తండ్రియైన దేవుడు మరియు ఆయన శక్తిని గూర్చిన సత్యమును గ్రహించలేదు గనుక దేవుడు నిందింపబడవలెనా? “ఆదాము నందు” ఉన్నవారు తమ్మును తామే గుర్తించలేకపోయినందుకు దేవుడు నిందింప బడవలెనా? “కాదు”! దేవుడు నిందింపబడకూడదు అని అపొస్తలుడైన పౌలు చెప్పుచున్నాడు. సృష్టింపబడిన వాటి చేత అదృశ్యమైనది దృశ్యమైనదిగా చేయబడెను అని అతడు ప్రకటించెను (20వ వచనము). ఉదాహరణకు, ప్రారంభము నుండి ప్రజలు దేవుని రూపములో సృష్టింపబడియున్నారు. ప్రజలు

దీనిని అర్థము చేసికొని దాని చేత జీవించిన సమయము ఒకటి యుండెను; అయిననూ జ్ఞానముతో తమ్మును తాము కనుపరచుకొనుటకు, వారు బుద్ధిహీనులుగా మారి దేవుడు సృజించిన రూపముల కొరకు దుష్టత్వము లేని దేవుని యొక్క మహిమను మార్చివేసిరి.

క్రీస్తుకు పూర్వము జీవించిన అన్యజనులు ఈ నేరమును బట్టి అపరాధము గలవారైరి; అయిననూ, వారు క్షమాపణ లేని వారైయుండిరి, ఎందుకంటే దేవుడు తన శక్తిని మరియు తన స్వభావమును వారికి సృజించబడిన వాటి ద్వారా బయలు పరచెను. అయితే నేడు ప్రజలందరి కొరకు ఉన్న దేవుని చిత్తమును గూర్చిన సత్యము యొక్క మరింత ప్రత్యక్షతను మనము కలిగియున్నాము. అది యేసుక్రీస్తు యొక్క సువార్తయందు బయలుపరచబడెను.

పౌలు కొలొస్సయ క్రైస్తవులను హెచ్చరించెను, "ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును అనగా ఈ లోక సంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానము చేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి" (కొలొస్స. 2:8). తరువాత అతడు అన్నాడు, "ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది" (కొలొస్స. 2:9). ఈ భూమి మీదకు యేసు రాకముందు దేవుడు తన శక్తిని మరియు స్వభావమును ప్రత్యక్షపరచియున్నాడు. ఆయన దానిని సృష్టిలోను మరియు పాత నిబంధనలో ఉన్న చర్యలలోను బయలుపరచెను. (1 కొరింథీ. 10:6-11). యేసుక్రీస్తునందు, ఆయన తన సంపూర్ణ వ్యక్తిత్వమును బయలుపరచెను (హెబ్రీ. 1:3). యేసు యొక్క వ్యక్తిత్వమును మరియు ప్రవర్తనను మనము తెలిసికొనినప్పుడు దేవుని స్వభావమును తెలుసుకొనగలము. మనము దేవుడ్ని ఒక వ్యక్తివలె తెలుసుకొనగలము, అదే విధముగా సర్వశక్తిమంతుడని కూడా తెలుసు కొనగలము.

లోకంలో ఉన్న ప్రజలు ఈ గొప్ప సత్యములను విగ్రహములతో భర్తీ చేయుట వలన వృత్తాంతము అంధకారమయముగా మారుతుంది. అదృశ్యమైన విషయములైన - ఆత్మీయ విషయముల నిమిత్తమై మనము సత్యమును అడ్డగించకుండా బహు జాగ్రత్తపడవలెను. అవి శాశ్వతమైన విషయములైయున్నవి మరియు మన అంతరంగ పురుషుని యొక్క వృద్ధి కొరకు అవి తప్పక మన ముఖ్యమైన గురియై యుండవలెను. అదేవిధముగా శరీరములో మన జీవితములు మిగిలియుండగా ఈ శక్తి యొక్క ఆత్మీయ మూలము మన "స్వభావము"ను తప్పక ప్రభావితము చేయవలెను. ఒకవేళ ఈ సత్యము మన చేత అడ్డగించబడితే, ఉన్న శూన్యము గలిబిలితో నింపివేయ బడుతుంది. అప్పుడు దేవుని ఉగ్రత వస్తుంది. మరొకమాటలో, ప్రజలు వారి జీవితాలను సత్యము యొక్క ప్రభావము క్రింద జీవం పొందుటకు జీవించుదురు లేదా దేవుని ఉగ్రత క్రింద మరణమునొందుటకు జీవించుదురు. యోహాను 3:36 చూడుము.

ఇప్పుడొక పెద్ద ప్రశ్న, "మానవాళి భరించుటకు దేవుని ఉగ్రత వచ్చియున్నదను దాని యొక్క అర్థమేమి?" దయచేసి మన వాక్యభాగమును మరలా చదువుము. 18వ వచనములో పౌలు అన్నాడు. "దుర్నీతి చేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనత మీదను, దుర్నీతి మీదను దేవుని కోపము పరలోకము నుండి బయలుపరచబడుచున్నది!" మొదటిగా, దేవుడు దీని గూర్చి మనకు బైబిలులో సత్యమును చెప్పుచున్నాడు. రెండవదిగా, మనమెప్పుడైతే ఆయన సత్యమును మన దైనందిన జీవితములలో నుండి వదిలివేసితిమో అప్పుడు మానవాళికి సహాయము చేయుటకు దేవుడు వాగ్దానము చేయడు (మత్తయి 6:33). ప్రజలందరూ తాము సంతోషముగా ఉండాలని కోరుకుంటున్నారు. సంతోషము ననుభవించుటకు మంచి గుణము మరియు యేసు వంటి వ్యక్తిత్వము ప్రజలకు అవసరమై యున్నది. మనము సరిగా అభివృద్ధి పొందుటకు తప్పనిసరిగా దేవుని సహాయమును మరియు దేవుని సత్యమును కలిగియుండవలెను. జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము ప్రకారము మనల్ని మనము అభివృద్ధి చేసుకోవలసిన వారమైయున్నాము (రోమా 8:2). మన ప్రాథమిక మరియు ఉన్నత అవసరతలను తీర్చుకొనుటకు మనకు దేవుని యొక్క ఏర్పాటు అవసరమైయున్నది (మత్తయి 6:25-27). దేవుని ఉగ్రత ఆయన సత్యము నందు కూడా మన కోసం వివరించబడి యున్నదని గమనించుము.

వారు తమ హృదయముల దురాశలను అనుసరించినందున "ఆదామునందు" ఉన్న మానవుని పైకి దేవుని ఉగ్రత వచ్చును మరియు వచ్చెను. 24వ వచనము. "దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు" వారిని అప్పగించినపుడు ఇది జరిగింది. "దేవుడు భ్రష్టమనస్సుకు" వారిని అప్పగించినపుడు ఇది జరిగింది. 26,28 వచనములు. దురాశ, తుచ్ఛమైన అభిలాషలు మరియు భ్రష్టమనస్సులు అనునవి దేవుని సత్యము లేకుండా ఉన్న లోకములో మానవాళి కొరకు భయంకరమైన ప్రతిఫలములైయున్నవి. వారి స్వంత పాపపు వాంఛలకు దేవుడు ప్రజలను అప్పగించుటనుబట్టి కలుగు ప్రతిఫలమిది.

దేవుడు, ప్రజలను వారి హృదయము యొక్క దురాశలకు అప్పగించునప్పుడు -దీని అర్థమేమిటంటే వారి స్వాభావిక వాంఛల కొరకైన వారి అభిలాష దురాశల చేత స్వాధీనపర్చ బడుతుంది. వారు జీవనియమము యొక్క సూత్రములతో తమ స్వాభావిక అవసరతల కొరకైన సంతృప్తిని వెదకడం లేదు. దేవుని చేత ఇవ్వబడిన వారి స్వాభావిక వాంఛలను తృప్తిపరచుకొనుటకై వారు చేయు ప్రయత్నములయందు దురాశ అభివృద్ధి యగును. దేవుడు హెచ్చరిస్తున్నాడు, "కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి" (రోమా 6:12). దురాశ తృప్తిపరచబడజాలదు. దురాశ ఎప్పుడూ ఇంకా ఇంకా కావాలని ఏడుస్తూనే ఉంటుంది! జీవితమును గూర్చిన సత్యము లేకుండా ప్రజలు వారి శారీరక

దేహములో జీవించు నప్పుడు, మనము సమస్యను స్పష్టముగా చూడగలము. ఈ క్రింది లేఖనము మంచి చేయాలని ఆశిస్తున్న ప్రజలకు సంబంధించినదైయున్నది; అయిననూ, వారు “క్రీస్తునందు” అను పరిస్థితిలో “ఏ శిక్షా విధియు లేదు” అనే ఆశీర్వాదమును మరియు జీవమునిచ్చు ఆత్మ నియమమును వారు కలిగియుండలేదు (రోమా 8:1,2).

*కాబట్టి మేలు చేయగోరు నాకు కీడు చేయుట కలుగుచున్నదను ఒక నియమము నాకు కనబడుచున్నది. అంతరంగపురుషుని బట్టి దేవుని ధర్మశాస్త్రమునందు నేను ఆనందించుచున్నాను గాని వేరొక నియమము నా అవయములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది. అది నా మనస్సునందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచు నా అవయములలో నున్న పాప నియమమునకు నన్ను చెరపట్టి లోబరచుకొనుచున్నది. రోమా 7:21-23.*

మనము క్రైస్తవులమైనప్పటికిని, ఆదామునందున్న మనుష్యులమైయున్నాము గనుక దురాశకు లోనవుటకు అవకాశమున్నదనునది సత్యము (రోమా 13:14). ఒకవేళ అంతరంగ పురుషుని కొరకైన దేవుని ప్రణాళికను గూర్చిన సత్యము అణిచివేయబడితే, అప్పుడు మన భౌతిక శరీరములు మనకు చాలా ప్రాముఖ్యతగలవిగా చూడగలము. మనము మరింత శ్రద్ధను తాత్కాలికమైన వాటిపైన చూపడానికి ప్రయత్నిస్తాము. అంటే లోపల ఉన్న ఆత్మీయ వ్యక్తిని కట్టుటకు బదులుగా మన జీవితమును, మన చుట్టు ఉన్న భౌతిక పరమైన భాగమును కట్టుటకు ప్రయత్నిస్తాము. సాధారణముగా యౌవనదశ మన దేవునిగా మారుతుంది. మన ఉద్రేకముల సింహాసనము (హృదయము) తారుమారు అవుతుంది. మనము శరీరమును తృప్తిపరచుటకు ప్రయత్నిస్తాము. కాని అది స్వాభావికముగా దురాశపరమైనది. ఇది మితిమీరినదిగా కనబడును.

దేవుని ఉగ్రత మనపైన ఉన్నది. మన హృదయము యొక్క దురాశలకు ఆయన మనల్ని అప్పగించెను. దేవుడు క్రైస్తవులను హెచ్చరిస్తున్నాడు. “మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి” (రోమా 13:14). మన శరీరము కొరకు మనము ఏర్పాట్లు చేసికొనకూడదని ఆయన చెప్పలేదు. కాని మన శరీరము యొక్క దురాశల కొరకు ఏర్పాట్లు చేసికొనకూడదు. మన శరీరము యొక్క దురాశలను తృప్తి పరచుటకు, ప్రయత్నించు నిమిత్తమై మనము కట్టుబడినప్పుడు, మనము దేవుని ఉగ్రతను మనపై కలిగియున్నాము. అంటే “మన క్షయమగు శరీరములో పాపము ఏలునుగాక!!” అను అర్థముగా చెప్పవచ్చు. పౌలు హెచ్చరిస్తున్నాడు. ఇది ఎప్పుడు జరుగునో ప్రజలు కొన్నిసార్లు తికమకపడి లైంగిక వాంఛలను తీర్చుకొను నిమిత్తము శరీరము యొక్క దురాశలను నెరవేర్చు నిమిత్తమును, పురుషులతో పురుషులు, మరియు స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడచి అనునట్లుగా మారుదురు. (వచనములు 26,27) “పాత్ర గందరగోళము”లో ఇది వ్యక్త పరచబడెను. జీవించుటకు గొప్ప తుచ్ఛమైన ఆలోచనలను మరియు వారి జీవితము యొక్క భౌతిక దశ వెనుక చాలా చులకనయు కలిగియున్న ప్రజల సమాజములో ఈ గందరగోళము కనిపించును.

ఇప్పుడు, దేవుని ఉగ్రతకు పాత్రులైన ప్రజల యొక్క మానసిక స్థితిగతులను చూచెదము. పాపము యొక్క ఏలుబడిలో ఉన్న ప్రజలు వీరే. ఈ ప్రజలు “ఆదాము నందు” ఉండి మంచి చెడుల తెలివిని సాధకము చేసిన వారైయున్నారు. దేవుడు వారిని ఎందుకు ఎలా సృజించెనో అను దానికి సంబంధించిన సత్యమును వారు అడ్డగించిరి. దురాశలు, మితి మీరిన కోరికలు, ప్రజల మానసిక స్థితిగతులను మరియు నైతిక చర్యలను ఏలునప్పుడు, పౌలు అన్నాడు, “మరణములో పాపము ఏలును” అను లోక పరిస్థితిలో వారు నివాసము చేయుదురు (రోమా 5:21). భౌతిక లోపము గల హృదయము మంచి భౌతిక ఆరోగ్యమునకు ఏ విధముగా ప్రమాదమైయున్నదో అదే విధముగా దురాశపూరితమైన హృదయము మంచి మానసిక ఆరోగ్యానికి హానికరమై యుంటుంది. ఈ మితిమీరిన కోరికలు చర్యలుగా చేయబడినప్పుడు, అవి తుచ్ఛమైన అభిలాషలు అని పిలువబడును. ఈ వ్యక్తి దేవుని దృష్టిలోను మరియు అతని లేక ఆమె యొక్క స్వంత దృక్పథములోను అగౌరవమైన పాత్రగా మారెను.

అతడు లేక ఆమె పశ్చాత్తాపపడి మారు మనస్సు పొంది తిరిగి జన్మించుటకు బదులు చాలా మంది తమ్మునుతామే నీతిమంతులుగా చూపించుకొంటూ దేవుడే ఒక తప్పు అని వాదించుటకు ప్రయత్నించుదురు (రోమా 3:5). ఇది నిజముగా భ్రష్టమనస్సు (28 వచనము). ఇది ఒక వ్యక్తి జీవితములో చాలా కీలకమైనది. మరియు అది గుర్తించబడవలెను. వారు దేవుని వాక్యమందలి సత్యమును అంగీకరించి మరియు ఆయన నూతన నిబంధనను అంగీకరించుట అవసరము. హెబ్రీ. 8:10-12 చూడుము. పౌలు గలతీయులకు చెప్పాడు. “నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచు కొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు” (గలతీ. 5:16). ఇది రెంటిలో ఏదో ఒకటి అను సందర్భము.

ఆదాము నందు మనుష్యుడు లోకములో ఇప్పుడు చేస్తున్నది పౌలు చెప్పాడు. అలాగే ఈ పత్రిక వ్రాయబడుతున్న సమయములలో వారు కూడా ఇలాగే ప్రవర్తించారు. ప్రజలు సంస్కృతిలో పాపమును సమ్మతించి న్యాయసారమైనదిగా చేసారు.

*ఇట్టి కార్యములను అభ్యసించువారు మరణమునకు తగినవారు అను దేవుని న్యాయ విధిని వారు బాగుగ ఎరిగియుండియు, వాటిని చేయుచున్నారు. ఇది మాత్రమే గాక వాటిని అభ్యసించువారితో సంతోషముగా సమ్మతించుచున్నారు. రోమా 1:32.*

## చర్చ కోసం ప్రశ్నలు

1 లోకములో అడ్డగించబడుతూ ఉన్న సత్యము ఏమిటి?

2 దేవుని గూర్చిన సత్యము అడ్డగించబడినప్పుడు ప్రజల జీవితములలో భర్తీ చేయబడిన శూన్యము ఏమిటి?

3 మానవాళి అతని లేక ఆమె యొక్క సృష్టికర్తను గూర్చిన గందరగోళముకై ఎందుకు నిందించుచున్నారు?

4 మన ఆత్మీయ అభివృద్ధికి ఆదాము స్వభావము వంటి స్వభావము ఎందుకు సమస్యగా ఉన్నది?

5 అతడు లేక ఆమె సత్యమును అడ్డగించునప్పుడు దేవుడు ఆ వ్యక్తిని మూడు విషయములకు అప్పగించును, అవి ఏమిటి?

6 ఈ మూడు విషయములకు అప్పగించబడిన వ్యక్తి యొక్క మానసిక స్థితిని వివరించుము.

7 మన సాధారణ భాషనుపయోగించి “మరణములో పాపము ఏలును”. అని చెప్పుటకు ఒక ప్రకటన చేయుము.

8 ఒక వ్యక్తి తుచ్ఛమైన అభిలాషలను కలిగియున్నప్పుడు సంతోషమును పొందుట ఎందుకు కష్టము?

9 భ్రష్ట మనస్సును వివరించుము.

10 దేవుని న్యాయవిధి ఏమిటి?